# కరెంట్ అఫైర్స్

**1.** దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమర జవాన్ల కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందించే లక్ష్యంతో రూపొందించిన 'భారత్ కె వీర్' (భారత వీరులు) అధికారిక దేశభక్తి గీతాన్ని 2018, జనవరి 20న దిల్లీలో ఎవరు ఆవిష్కరించారు?

ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

బి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

సి) రక్షణశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

డి) హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1. 2018 – 19 వార్షిక బడ్జెట్ ప్రతుల ముద్రణ పనులకు ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 2018, జనవరి 20న శ్రీకారం చుట్టారు.
2. ఇందులో భాగంగా ఎప్పటి మాదిరే ఆనవాయితీగా వస్తున్న 'హల్వా' వేడుకను దిల్లీలోని నార్త్‌బ్లాక్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంప్రదాయంలో 'హల్వా'ను తయారుచేసి ఆర్థికశాఖలోని మొత్తం సిబ్బందికి పంచుతారు.
3. హల్వా వేడుక అనంతరం బడ్జెట్ ప్రసంగం వరకూ, 100 మందికి పైగా ఆర్థికశాఖ అధికారులు బడ్జెట్ ముద్రణాలయంలోనే ఉండిపోతారు. వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. బడ్జెట్‌లోని అంశాలను రహస్యంగా ఉంచేందుకు ఇలా చేస్తారు.

ఎ) 1 మాత్రమే సరైంది　బి) 1, 2 సరైనవే　సి) 2, 3 సరైనవి　డి) మూడూ సరైనవే

**3.** జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఎన్ఎస్‌జీ ప్రస్తుత డైరెక్టర్ జనరల్ ఎస్‌పీ సింగ్ జనవరి 31న పదవీ విరమణ పొందనున్నారు. సింగ్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపట్టనున్నారు.

ఎ) సుదీప్ లఖ్టాకియా

బి) ఎల్.ఎన్. రామకృష్ణారావు

సి) నిఖిల్ కుమార్

డి) గుర్‌బచన్ జగత్

**4.** 'యాన్యువల్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఇండికేటర్స్' పేరుతో అమెరికాలోని నేషనల్ సైన్స్ ఫౌండేషన్ వెల్లడించిన తాజా నివేదిక ప్రకారం సైన్స్, ఇంజినీరింగ్ పట్టభద్రులను తయారుచేయడంలో ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది? (2014లో సైన్స్, ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రపంచవ్యాప్తంగా బ్యాచిలర్ పట్టాలు పొందినవారిలో నాలుగింట ఒకవంతు ఈ దేశస్థులే అని నివేదిక వెల్లడించింది)

ఎ) చైనా　బి) భారత్　సి) అమెరికా　డి) జపాన్

**5.** ఏ రాష్ట్రంలో జన్మించిన నిరుపేద నిక్లాజ్ శామ్యూల్ (48) స్విట్జర్లాండ్ పార్లమెంటుకు ఎన్నికైన మొదటి భారతీయుడిగా ఇటీవల చరిత్ర సృష్టించారు?

ఎ) మహారాష్ట్ర　బి) గుజరాత్　సి) కర్ణాటక　డి) ఉత్తర్ ప్రదేశ్

**6.** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని ఏ అయిదు నగరాల్లో ఉచిత వైఫై సేవలు అందించాలని నిర్ణయించింది?

ఎ) వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, రామగుండం

బి) వరంగల్, సూర్యాపేట, సిద్దిపేట, ఖమ్మం, నిజామాబాద్

సి) కరీంనగర్, నల్గొండ, ఆదిలాబాద్, సంగారెడ్డి, జగిత్యాల

డి) నిజామాబాద్, మహబూబ్‌నగర్, వికారాబాద్, వరంగల్, ఖమ్మం

**7.** అయిదో విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చూపిన జిల్లాగా అగ్రస్థానంలో నిలిచింది ఏది? (విశాఖపట్నం, అనంతపురం జిల్లాలు వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 131 మంది అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2018, జనవరి 19న వెలగపూడి సచివాలయంలో పురస్కారాలను ప్రదానం చేశారు. ఉత్తమ పథకం కింద 'చంద్రన్న బీమా' ప్రథమ బహుమతి గెలుచుకుంది)

ఎ) గుంటూరు　బి) తూర్పు గోదావరి　సి) కర్నూలు　డి) కృష్ణా

**8.** అమెరికాలోని ఏ రాష్ట్రానికి అటార్నీ జనరల్‌గా ప్రముఖ భారతీయ అమెరికన్ న్యాయవాది గుర్బీర్ ఎస్ గ్రేవల్ నియమితులయ్యారు? (అమెరికాలోని ఓ రాష్ట్రానికి అటార్నీ జనరల్‌గా నియమితులైన తొలి సిక్కు వ్యక్తి గ్రేవల్ కావడం విశేషం).

ఎ) జార్జియా బి) మిన్నెసోటా సి) న్యూజెర్సీ డి) కాలిఫోర్నియా

**9.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1. వస్తు – సేవల పన్ను మండలి 25వ సమావేశాన్ని 2018, జనవరి 18న ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ అధ్యక్షతన దిల్లీలో నిర్వహించారు.
2. వినియోగదారులకు ఊరట కలిగించేలా 29 వస్తువులు, 54 విభాగాల్లోని సేవలపై పన్ను తగ్గిస్తూ జీఎస్టీ మండలి నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం జనవరి 25 నుంచి అమలవుతుంది..
3. పన్ను ఎగవేతను అరికట్టడంలో భాగంగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచే ఈ–వే బిల్లుల విధానం అమలు చేస్తామని జైట్లీ వెల్లడించారు.
4. రూ. 50 వేలకు మించిన సరుకును ఇతర రాష్ట్రాలకు తీసుకువెళ్తే వాహనదారులు తప్పకుండా ఈ–వే బిల్లులను తీసుకోవాల్సి ఉంటుంది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 3, 4 డి) అన్నీ

**10.** 'ఇండియన్ రీడర్‌షిప్ సర్వే 2017' ప్రకారం దేశంలో అత్యధికంగా ఏ వార్తాపత్రిక 7,03,77,000 మంది పాఠకులను కలిగి ఉంది? (ఐఆర్ఎస్ – 2017 ప్రకారం దేశంలో గత నాలుగేళ్లలో 11.2 కోట్ల మంది కొత్త పాఠకులను వార్తా పత్రికలు సంపాదించగలిగాయి. దీంతో మొత్తం పాఠకుల సంఖ్య 40.7 కోట్లకు చేరుకుంది.)

ఎ) హిందుస్థాన్ బి) దైనిక్ జాగరణ్ సి) దినతంతి డి) దైనిక్ భాస్కర్

**11.** ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ముగ్గురు అంతర్జాతీయ నేతలకు మాత్రమే నరేంద్ర మోదీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఆతిథ్యమిచ్చారు. కింది నేతలలో ఆ ముగ్గురిలో లేనివారిని గుర్తించండి.

ఎ) జపాన్ ప్రధాని షింజో అబే బి) చైనా అధ్యక్షుడు షి జిన్ పింగ్

సి) ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ డి) ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు

**12.** బీఎస్ఈ సెన్సెక్స్ తొలిసారిగా ఏ రోజున 36000 పాయింట్ల మైలురాయిని అధిగమించింది? (2018, జనవరి 17న తొలిసారి సూచీ 35000 పాయింట్ల మైలురాయిని అందుకుంది. సెన్సెక్స్‌తోపాటు ఇదే రోజున నిఫ్టీ కూడా తొలిసారిగా 11,000 పాయింట్ల మైలురాయిని అధిగమించింది.)

ఎ) 2018, జనవరి 21 బి) 2018, జనవరి 22

సి) 2018, జనవరి 23 డి) 2018, జనవరి 24

**13.** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు పలు వాహన సేవలను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఏ రోజున హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో జెండా ఊపి ప్రారంభించారు? (గర్భిణులు, బాలింతలు, శిశువులను వారి ఇంటి నుంచి ఆసుపత్రికి, తర్వాత ఆసుపత్రి నుంచి ఇంటికి చేరవేసేందుకు 102 వాహనాలు 200, అత్యవసర సేవలను మారుమూల ప్రాంతాల్లోనూ కల్పించేందుకు '108 బైక్ అంబులెన్స్‌లు' 50, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే నర్సులకు 'రెక్కలు' పేరిట 30 ద్విచక్ర వాహనాలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు.)

ఎ) 2018, జనవరి 15 బి) 2018, జనవరి 17

సి) 2018, జనవరి 19 డి) 2018, జనవరి 21

**14.** రూ. 43,129 కోట్ల విలువైన బాడ్‌మేడ్ చమురుశుద్ధి ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రధాని నరేంద్ర మోదీ 2018, జనవరి 16న ఏ రాష్ట్రంలోని పచ్‌పద్రాలో ప్రారంభించారు?

ఎ) గుజరాత్ బి) రాజస్థాన్ సి) మహారాష్ట్ర డి) మధ్యప్రదేశ్

**15.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1. 2018, జనవరి 16న కేంద్ర వ్యవసాయ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం దేశంలో గుడ్ల ఉత్పత్తిలో తొలి అయిదు స్థానాల్లో వరుసగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ్ బంగ, హరియాణా నిలిచాయి.
2. దేశంలో పాల ఉత్పత్తిలో తొలి అయిదు స్థానాల్లో ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ నిలిచాయి.
3. 2013 – 14తో పోలిస్తే 2016 – 17 నాటికి దేశంలో పాల ఉత్పత్తిలో 20.13% వృద్ధి నమోదైందని, 2014 – 15 నుంచి యేటా 6 శాతానికి పైగా ఉత్పత్తి పెరుగుతూ వస్తోందని వ్యవసాయశాఖ వెల్లడించింది.
4. 2016 – 17లో దేశంలో 88.1 బిలియన్ గుడ్లు ఉత్పత్తి అయ్యాయని, 2013 – 14తో పోలిస్తే ఇది 12.3 శాతం అధికమని వ్యవసాయశాఖ వెల్లడించింది.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 1, 2, 4 డి) అన్నీ

**16.** చట్టవిరుద్ధంగా బ్రిటన్‌లో నివసిస్తున్న భారతీయులను వెనక్కి తిప్పి పంపేయడానికి సంబంధించిన రెండు ఒప్పందాలపై భారత్ – బ్రిటన్ ఏ రోజున సంతకాలు చేశాయి?

ఎ) 2018, జనవరి 12 బి) 2018, జనవరి 14

సి) 2018, జనవరి 16 డి) 2018, జనవరి 20

**17.** ఎన్‌సీడీఈఎక్స్ కమోడిటీస్ మార్కెట్‌లో జిగురు ఇచ్చే గోరుచిక్కుడు గింజల (గౌర్‌సీడ్/ క్లస్టర్ బీన్స్) ఆప్షన్ల వ్యాపారాన్ని 2018, జనవరి 14న ఎవరు ప్రారంభించారు? (వస్తువుల మార్కెట్‌లో నమోదైన తొలి వ్యవసాయ ఉత్పత్తి ఈ గింజలే కావడం విశేషం).

ఎ) నరేంద్ర మోదీ బి) రామ్‌నాథ్ కోవింద్ సి) అరుణ్‌జైట్లీ డి) రాధామోహన్‌సింగ్

**18.** పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఏ రాష్ట్ర ప్రభుత్వం 'సుచిత్వ మిషన్'ను ప్రారంభించింది? (కుల మతాలకు అతీతంగా అన్ని ప్రధాన పండుగలు, ఉత్సవాల వేళల్లో ప్రజలు ప్లాస్టిక్ లాంటి పర్యావరణ ప్రతికూల పదార్థాలు వినియోగించకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం 'సుచిత్వ మిషన్'లో భాగంగా చర్యలు చేపట్టింది)

ఎ) కేరళ బి) తమిళనాడు సి) కర్ణాటక డి) గుజరాత్

**19.** సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తులైన జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ మదన్ బి లోకుర్, జస్టిస్ కురియన్ జోసెఫ్ మీడియా ముందుకొచ్చి భారత ప్రధాన న్యాయమూర్తి పనితీరుపై మాట్లాడారు. ఈ ఘటన ఏ రోజున చోటు చేసుకుంది? (ఢిల్లీలోని జస్టిస్ జాస్తి చలమేశ్వర్ నివాసంలో ఈ మీడియా సమావేశాన్ని నిర్వహించారు)

ఎ) 2018, జనవరి 12 బి) 2018, జనవరి 14

సి) 2018, జనవరి 16 డి) 2018, జనవరి 18

**20.** ఆంధ్రప్రదేశ్ నాలా (వ్యవసాయ, భూ వినియోగ మార్పిడి) చట్ట సవరణ బిల్లుకు గవర్నర్ నరసింహన్ ఏరోజున ఆమోదముద్ర వేశారు?

ఎ) 2018, జనవరి 10 బి) 2018, జనవరి 11

సి) 2018, జనవరి 12 డి) 2018, జనవరి 13

**జవాబులు**

**1–డి; 2–డి; 3–ఎ; 4–బి; 5–సి; 6–ఎ; 7–డి; 8–సి; 9–డి; 10–బి; 11–సి; 12–సి; 13–బి; 14–బి; 15–డి; 16–బి; 17–సి; 18–ఎ; 19–ఎ; 20–బి.**

## WEF సదస్సులో ప్రధాని మోదీ

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 2018, జనవరి 23న ప్రపంచ ఆర్థిక వేదిక (WEF) ప్రారంభ సదస్సును ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ కీలకోపన్యాసం చేశారు. ఈ సదస్సునుద్దేశించి 20 ఏళ్ల తర్వాత ప్రసంగించిన తొలి భారత ప్రధాని మోదీనే కావడం విశేషం.

★ భారత్‌లో వ్యాపారానుకూల వాతావరణం ఉందని, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ప్రపంచ దేశాలను మోదీ ఆహ్వానించారు. శాంతి, సంపద, శ్రేయస్సు కోరుకునేవారు భారత్‌కు రావాలని కోరారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సవాళ్లకు భారతీయ తత్వమే పరిష్కారమని పేర్కొన్నారు.

★ 'వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, స్వార్థం' ఈ మూడింటినీ ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లుగా ప్రధాని మోదీ పేర్కొన్నారు.

★ 1997లో చివరిసారిగా అప్పటి ప్రధానమంత్రి దేవెగౌడ దావోస్ సదస్సుకు హాజరయ్యారు.

## సీఈసీగా ఓంప్రకాష్ రావత్

✪ నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)గా ఓంప్రకాష్ రావత్ 2018, జనవరి 23న బాధ్యతలు చేపట్టారు. అచల్‌కుమార్ జ్యోతి స్థానంలో రావత్ బాధ్యతలు చేపట్టారు. 2018 డిసెంబరులో సీఈసీగా రావత్ పదవీకాలం ముగుస్తుంది.

✪ అచల్‌కుమార్ జ్యోతి పదవీ విరమణతో ముగ్గురు సభ్యులు ఉండాల్సిన ఎన్నికల సంఘంలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి అశోక్ లవాసాను ఎన్నికల కమిషనర్‌గా నియమించారు.

✪ ఎన్నికల సంఘంలో ఉన్న మరో కమిషనర్ సునీల్ అరోరా.

★ తెలంగాణలో గుట్కా, పాన్‌మసాలా, ఖైనీ తదితర పొగాకు ఉత్పత్తులపై ఏడాదిపాటు నిషేధం విధించారు. వీటిని ఏ రూపంలోనైనా ఉత్పత్తి, నిల్వ, పంపిణీ, రవాణా చేయడాన్ని నిషేధించారు. ఈ నిషేధం 2018, జనవరి 10 నుంచి అమల్లో ఉంటుంది.

★ హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన గీతావర్మ అనే ఆరోగ్య కార్యకర్త ప్రపంచ ఆరోగ్యసంస్థ (WHO) 2018 క్యాలెండర్‌లో చోటు సంపాదించి వార్తల్లో నిలిచింది. ఒక ఆరోగ్య కార్యకర్తగా స్థానిక మారుమూల గ్రామాల్లోని చిన్నారులకు టీకాలు వేయడానికి ఎంతో కష్టపడింది. మంచుకొండలు, పర్వతాలు లాంటి కష్టమైన దారుల్లో ప్రయాణించి నూరుశాతం టీకాలు వేయించగలిగింది. ఈమె అంకితభావం, కష్టపడే తత్వాన్ని గుర్తించిన WHO తన క్యాలెండర్‌లో చోటు కల్పించింది.

★ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన సిక్కుల ఊచకోత కేసుల దర్యాప్తుపై పర్యవేక్షణకు 2018, జనవరి 11న సుప్రీంకోర్టు జస్టిస్ ఎస్.ఎస్. ధింగ్రా నేతృత్వంలో త్రిసభ్య బృందాన్ని ఏర్పాటు చేసింది. విచారణ జరపకుండానే మూసేసిన ఆనాటి 186 కేసులపై ఈ సిట్ విచారణ జరపనుంది. సిట్ రెండు నెలల్లో నివేదిక అందజేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**

www.eenadupratibha.net